2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు



డీజీపీ అంజనీకుమార్‌ను కలిసిన సీపీ రంగనాథ్



వరంగల్ క్రైం: తెలంగాణ రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అంజనీకుమార్‌ను హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీకి సీపీ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సన్మానం

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో విజయం సాధించిన అధ్యక్షుడు నాగ రాజు, ప్రధాన కార్యదర్శి సదయ్య, జాయింట్ సెక్రటరీ నరేంద ర్‌ను ఉమ్మడి జిల్లా పోపా కార్యవర్గం సన్మానించింది.

దివ్యాంగులకు 'ఆసరా' భరోసా

హసన్‌పర్తి: ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లు దివ్యాంగులకు ఎంతో భరోసా అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఈమేరకు దత్తసాయి నిరామయ మనో వికాస కేంద్రం ఆధ్వర్యంలో 65వ డివిజన్ చింతగట్టులో దివ్యాంగులకు వీల్‌చైర్లు, దుప్పట్లను శనివారం పంపిణీ చేశారు. చింతగట్టు అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణకు సుమారు రూ.10లక్షల విలువ చేసే వంద గజాల స్థలం ఇవ్వడానికి పీఏసీఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్‌రెడ్డి ముందుకు వచ్చారు. ఈక్రమంలో అంగన్‌వాడీ కేంద్రానికి దాత సూచించిన పేరు పెడుతామని ఎమ్మెల్యే ప్రకటించారు. అలాగే, దేవన్నపేటలో ఏడుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దివ్యారాణి, సిరంగి సునీల్, పీఏసీఎస్ చైర్మన్ ఉదయ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్‌కు విఫల యత్నం

మడికొండ: మడికొండ పోలీసు స్టేషన్ పరిధిలోని కడిపికొండలో చైన్ స్నాచింగ్‌కు విఫల యత్నం చేసిన సంఘటన శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. మడికొండ ఎస్సై దివ్య తెలిపిన వివరాల ప్రకారం కడిపికొండ గ్రామానికి చెందిన దేవర లక్ష్మి (56) అనే మహిళ వద్దకు నంబర్‌లేని ద్విచక్ర వాహనంపై ఇద్దరు వచ్చి చైన్ స్నాచింగ్‌కు యత్నించారు.







రేపు ఉత్తర ద్వారా దర్శనం

మడికొండ: సోమవారం ముక్కోటి ఏకదశి సందర్భంగా మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంపై ఉన్న సీతారామచంద్ర స్వామి ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, మహాశివ రాత్రి ఉత్సవాల్లో షాపుల నిర్వహణకు వేలంపాటలను ఆలయంలో ఈనెల 5న నిర్వహించనున్నట్లు చెప్పారు.





































